# హైదరాబాదు ,బెంగళూరులకు సంక్రాంతి బస్ సర్వీసులు

## ఆర్టీసీ డిఎం రాపూరి శ్రీనివాసులు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాదు ,బెంగళూరు ఆర్టీసీ బస్సు సర్వీసులను నడుపు ఉన్నామని ఆర్టీసీడిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు అన్నారు. ఆర్టీసీ సిబ్బంది బస్ సర్వీసులు పై ప్రత్యేక సమావేశము జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులు, డాల్ఫిన్, ఇంద్ర రెండు బస్సులు, హైదరాబాద్కు మూడు స్పేర్ బస్సులు, బెంగళూరుకు ఒక స్పేర్ బస్సులను సిద్ధంగా ఉంచామని ఆయన చెప్పారు. ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి బస్సు సర్వీసులను ఎలాంటి అంతరాయం లేకుండా రాకపోకలను ఏర్పాటులను చేశామని పేర్కొన్నారు సిబ్బంది, మెకానిక్ లను సిద్ధంగా ఉన్నారనిఆయన తెలియజేశారు. ప్రయాణికులకు విజ్ఞప్తి! బస్సులలో రాకపోకలను చేసే సమయాల లోప్రయాణికులు సిబ్బందికి సహకరించాలని డిఎం శ్రీనివాసులు తెలిపారు. ప్రయాణికులు బస్సు ఎక్కే దిగే సమయాల్లో సర్దుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ సిఐ శ్యామ్ ప్రసాద్, సిబ్బంది



పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని ఇటీవల పామూరు రో డ్ వెడల్పు., డివైడర్లు ఏర్పాటు ,అధునాతన విద్యుత్ స్తంభాల నిర్మాణం పనులు పూర్తయి ఆ ప్రాంతంలో వెలుగు జిలుగులను అందిస్తూ., పట్టణ శోభను మరింత ద్విగుణీకృతం చేస్తున్న విషయం పుర ప్రజలకు విధితమే.ఓ. వి. రోడ్ లోరోడ్ విస్తరణ, డివైడర్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, పనులు వాయువేగంతో జరుగుతున్నాయి. దీంతో

ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బహుముఖ అభివృద్ధి నిర్విరామంగా జరుగుతున్నదని, పట్టణ రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయని వారు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## కోనసీమ ఓఎన్జీసీ బావి వద్ద ఐదో రోజు మంటలు ఘటనాస్థలిని ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించిన సీఎం చంద్రబాబు



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 09,** కోనసీమ జిల్లా, ఇరుసుమండ గ్రామంలోని ఓఎన్జీసీ బావి వద్ద ఐదో రోజు కూడా మంటలు కొనసాగుతుండటంతో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ఏరియల్ సర్వే నిర్వహించారు. గ్యాస్ బావి నుంచి ఎగిసిపడుతున్న మంటలను, పరిసర ప్రాంతాల్లోని పరిస్థితిని ఆయన గగనతలం నుంచి పరిశీలించారు.అనంతరం మండపేట నియోజకవర్గంలోని రాయవరంలో ఆయన ఓఎన్జీసీ అధికారులు, కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్, ఎంపీ హరీశ్ బాలయోగి, ఎమ్మెల్యే వరప్రసాద్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీసుకుంటున్న చర్యల గురించి సీఎం ఆరా తీశారు. మంటల వల్ల దెబ్బతిన్న కొబ్బరి చెట్లకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు, బ్లోఅవుట్ను అదుపులోకి తెచ్చేందుకు ఆమోదించిన ప్రణాళిక ప్రకారం ముమ్మరంగా పనిచేస్తున్నామని ఓఎన్జీసీ ఒక ప్రకటనలో తెలిపింది. సంక్షభ నిర్వహణ బృందం ఇప్పటికే బావి పరిసరాల్లోని శిథిలాలను చాలావరకు తొలగించి, బావి హెడ్ వద్దకు వెళ్లేందుకు మార్గం సుగమం చేసింది. బావిని క్యాపింగ్ చేసే దిశగా ఆపరేషన్ కొనసాగించేందుకు అడ్డంకిగా ఉన్న మాస్ట్, ఇతర పరికరాల భాగాలను తొలగించినట్లు పేర్కొంది. బావి హెడ్ సమీపంలో సురక్షితంగా పనిచేసేందుకు వీలుగా నిరంతరం నీటిని చల్లుతున్నామని వివరించింది.ప్రస్తుతం పరిస్థితి నిలకడగా ఉండటంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తమ సాధారణ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించారు. కాగా, సోమవారం మధ్యాహ్నం మరమ్మతు పనులు చేస్తుండగా ఈ బావి నుంచి అకస్మాత్తుగా ముడిచమురుతో కూడిన గ్యాస్ భారీగా ఎగిసిపడిన విషయం తెలిసిందే.

## పేకాట,కోడి పందాలను నిర్వహిస్తే కఠిన చర్యలు డి.ఎస్.పి సిహెచ్ వి బాల సుబ్రహ్మణ్యం




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,సబ్ డివిజన్ పరిధిలో కోడిపందాలు, పేకాట, తదితర అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసామని డి.ఎస్.పి.సిహెచ్.బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఎంతటి వారి కైనా శిక్ష తప్పదనీ ఆయన పేర్కొన్నారు .

డ్రోన్ కెమెరాల ద్వారా అనునిత్యం కందుకూరు సబ్ డివిజన్ పరిధిలో నిఘా ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో సిఐలు అన్వర్ భాష, మంగారావు పాల్గొన్నారు.

## రైతన్న ను కన్నీళ్లు పెట్టిస్తే ఊరుకోను! జిల్లా కలెక్టర్ రాజాబాబు



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** మీ అధికారాలను సక్రమంగా వినియోగించండి అని జిల్లా కలెక్టర్ రాజాబాబు అన్నారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల అధికారులు కలెక్టరేట్లతో ప్రత్యేక కాన్ఫరెన్స్ శుక్రవారం జరిగింది.ప్రజలకు మెరుగైన సేవల కోసమే రెవెన్యూ అధికారాలను ప్రభుత్వం కిందిస్థాయికిబదలాయించిందనీ చెప్పారు. ప్రతి మండలంపైనా నిశిత పరిశీలన, పద్ధతి, పనితీరు మారకపోతే కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమవంశీ పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసులో సంచలనం: తప్పు ఒప్పుకున్న నిందితుడు



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 09,** తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసు లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ3 నిందితుడిగా ఉన్న విజయభాస్కర్ రెడ్డి లంచం తీసుకున్నట్లు స్వయంగా అంగీకరించారు. నెయ్యిని సరఫరా చేసిన కంపెనీలు కల్తీకి పాల్పడ్డాయని, వాటికి అనుకూలంగా వ్యవహరించినందుకు తాను లంచం స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు.డెయిరీ నిపుణుడిగా పనిచేసిన విజయభాస్కర్ రెడ్డి, నెల్లూరు ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా ఈ విషయాలను కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో నిందితుడికి బెయిల్ మంజూరు చేయరాదని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బలమైన వాదనలు వినిపించారు.ప్రాసిక్యూషన్ వాదనలను పరిగణనలోకి తీసుకున్న నెల్లూరు ఏసీబీ కోర్టు, విజయభాస్కర్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ను తిరస్కరించింది.

## నలదలపూరులో ముందుస్తూ సంక్రాంతి సంబరాలు



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నలదలపూరు లో ముందస్తు సంక్రాంతి సంబరాలను విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది , పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నలదలపూరు పూర్వ విద్యార్థి సంఘం నాయకులు కొల్లూరు హరిబాబు అత్తోట రంగస్వామి మొదలైన వారు పాల్గొని విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

## అయ్యవారిపల్లెలో సంక్రాంతి సంబరాలు



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలం లోని ప్రాథమికోన్నత పాఠశాల అయ్యవారిపల్లి లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో గాలిపటాలతో సందడిగా పాఠశాల ఆవరణమంతా ఆఖ్యాతకరంగా చేసి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బాలురకు ఆటల పోటీలు నిర్వహించటం జరిగింది పాఠశాలలో ముందస్తుగా భోగి పండుగను నిర్వహించి సంబరాలునుచేసుకోన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అలాగే జ గ్రామ సర్పంచి గ్రామ పెద్దలు బహుమతి ప్రధానం బహుమతులువిద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు ముగ్గుల పోటీల్లోపాల్గొన్న బాలబాలికలకుబహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి సుజాత , హనుమంతరావు, వెంకట్రావు, రజిత ,అంగన్వాడి వర్కర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించారు.

## బిఆర్ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,పట్టణం లోని పామూరు రోడ్డులోని బి.బి.ఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో పాఠశాల ప్రాంగణంలో ఆకర్షణీయంగా అలంకరించారు.రంగురంగుల రంగవల్లులతో ప్రాంగణమంతా కళకళలాడింది.బాలబాలికలపై భోగిపళ్లు పోసి యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ..చేతికి వచ్చిన ధాన్యానికి కృతజ్ఞతగా రైతుల శ్రమకు ప్రతిఫలంగా జరుపుకునే పండుగే సంక్రాంతి అని పేర్కొన్నారు. ఇది రైతుల పండుగ కావడంతో అందరికీ శుభాలు,ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షంచారు.

పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ.. భోగి మంటలు చలిని పారద్రోలుతూ కొత్తదనాన్ని ఆహ్వానిస్తాయని తెలిపారు. సాంప్రదాయాలు, సంబరాలతో జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరికీ శుభాలను అందించాలని ఆకాంక్షస్తూ సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్ర బాబు, డీన్, ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే స్థల మార్కెట్ విలువ సమావేశము



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** నగరంలో అన్నవరప్పాడులోని ఇళ్ళు నిర్మించిన రైల్వే స్థలానికి మార్కెట్ విలువ నిర్ణయంపై ప్రకాశం భవనంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి తో ఏర్పాటుచేసిన సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి రైల్వే అధికారులు అసోసియేషన్, అన్నవరపాడు గుడిసె వాసుల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించక పోతే కఠినచర్యలు-ఆర్డీవో నాగలక్ష్మి

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** 37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయము లోస్కూల్ , కాలేజీ బస్సు డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వారికి వినూత్నంగా కథ రూపంలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వారికి అర్థమయ్యేలా వివరిస్తూ రహదారి భద్రత పై అవగాహన కలిగేలా వివరించాలని అన్నారు. స్కూల్ , కాలేజి డ్రైవర్ సోదరులందరూ పిల్లలు బస్సు దిగిన తర్వాత సురక్షతంగా రోడ్డు దాటారా , చూసుకున్న తర్వాత మాత్రమే బస్సులు డ్రైవ్ చేయాలని తెలియజేశారు. ఆటో డ్రైవర్ సోదరులనుదేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ మీయొక్క వాహనమునకు సంబంధించిన ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని అదేవిధంగా మితిమీరిన వేగంతో వాహనం నడపరాదని, డ్రైవర్ పక్కన ఎక్స్ట్రా సీటింగ్ ని తొలగిస్తామని, మద్యం సేవించకుండా వాహనం నడుపుతామని, ఎక్కువమంది ప్రయాణికులు ఎక్కించమని బస్ మరియు ఆటో డ్రైవర్ సోదరులందరి చే ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంవీఐ జె అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కూల్ బస్సు ,ఆటో డ్రైవర్ల వయస్సు రీత్యా అందరూ కూడా ప్రతినెల మీయొక్క కంటి పరీక్షలు బిపి,షుగర్ పరీక్షలు



తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రతి ఒక్క డ్రైవర్ మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా ప్రతిరోజు 8 గంటలసేపు నిద్ర పోవాలని తెలియచేశారు. ఎక్కువమంది ఆటో డ్రైవర్లు బస్ డ్రైవర్లు వాహనం నడుపు సమయంలో ఒక్క చేత్తో స్టీరింగ్ తో నడపరాదని చెప్పారు. వాహనం నడుపుట వల్ల వాహనం అదుపు తప్పి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయినీ తెలియజేశారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి-సురక్షత జీవితం లక్ష్యం

### పామూరులో ద్విచక్ర వాహనదారులకు పోలీసుల అవగాహన కార్యక్రమం





**పామూరు, జనవరి 9, క్రైం కౌంటర్** పామూరు పట్టణం కందుకూరు రోడ్డు జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పామూరు సిఐ మాకినేని శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం నిర్వహించిన వాహనదారుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా బైక్ నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాకినేని శ్రీనివాసరావు , ఎస్ ఐ కట్టా అనూక్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో తల గాయాల వల్ల ప్రాణ నష్టం ఎక్కువగా జరుగుతోందని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తమ ప్రాణ భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల్సిన అవసరం ఉందన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి హెల్మెట్ లేకుండా రోడ్డు మీదకు వచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా బైక్ నడిపే వాహనదారులతో “బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తాం” అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి వాహనదారులు ఉత్సాహంగా స్పందించి రోడ్డు భద్రతపై అవగాహన వ్యక్తం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏఎస్ఐ జిలాని భాష,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రత నిబంధనలను వివరించారు.

## రూ6675 కోట్లతో టాటా పవర్ ప్లాంట్ కేటాయింపు!

## సిఎంకు ధన్యవాదాలు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** ఇఫ్కో కిసాన్ సెజ్ లో టాటా సంస్థ రూ6675 కోట్లతో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయనుండటం హర్షించదగ్గ విషయమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. పరిశ్రమను కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన ధన్యవాదాలను తెలిపారు. ఏళ్లుగా ఎలాంటి పురోగతిలేని ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయని చెప్పారు. ఈ ప్లాంట్ ద్వారా దాదాపు 1000 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కనున్నాయని చెప్పారు. ఈ ప్రాంత పారిశ్రామిక పురోగతికి టాటా పవర్ ప్లాంట్ ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయని, ఇది సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షతకు నిదర్శనమన్నారు. దేశీయ సౌర పరికరాల తయారీ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు.. చైనా నుంచి దిగుమతి తగ్గించుకోవడానికి భారీ ప్రాజెక్టును ఏపీలో నెలకొల్పేందుకు టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ నిర్ణయం తీసుకోగా దేశంలోనే అతిపెద్దదైన 10 గిగావాట్ల సామర్థ్యం గల ఇంగాట్, వేఫర్ తయారీ ప్లాంట్ గా ఇది నిలవనుందన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్ లో ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 200 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్, కూటమి పెద్దలకు జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలనుతెలియజేశారు.

## పొలం పట్టా పుస్తకాల పంపిణీ కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**దగదర్తి మండలం లోని తురిమెర్ల గ్రామంలో రైతుల భూ హక్కులకు భరోసా కల్పిస్తూ కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి రాజముద్రతో పొలం పట్టా పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఉపయోగపడే, రైతులకు మేలు చేసే కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. దగదర్తి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. దగదర్తి--బుచ్చి రోడ్డు పనులకు కూటమి ఎంతగానో సహకరించిందని త్వరలో పూర్తవుతాయని, తురిమెర్ల గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. తురిమెర్లలో రైతులకు రాజముద్రతో పొలం పట్టా పుస్తకాలనుపంపిణీ చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని. ప్రజల కోరిక మేరకు తురిమెర్లలో బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, గ్రామంలో రోడ్ల అభివృద్ధి పనులు కూడా ప్రారంభించబోతున్నామని అన్నారు. అంతేకాకుండా త్వరలో దగదర్తి మండలంలో ఉన్న రైతులకు పొలాలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులు బ్యాంకు రుణాల కోసం వెళ్లినప్పుడు జగన్ ఫోటోతో ఉన్న పాస్ పుస్తకాలను చూపితే బ్యాంకు అధికారులు రుణాలు నిరాకరించిన అనేక సందర్భాలు ఉన్నాయని రైతులు తమకు విన్నవించారని తెలిపారు. ఈ పరిస్థితిని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు రైతుల మేలు కోసం నెల్లూరు జిల్లాలో సుమారు 18 కోట్ల రూపాయలను వెచ్చించి కీలక చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. రాక్షస పాలన ముగిసి రామరాజ్యం వచ్చిందని, దానికి ప్రకృతే సాక్ష్యమని వ్యాఖ్యానించారు. సకాలంలో వర్షాలు కురుస్తున్నాయని, రైతులకు పంటలు సమృద్ధిగా పండుతున్నాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో దగదర్తి ఎమ్మార్వో కృష్ణ,రాష్ట్రా కార్యదర్శి,పమిడి రవికుమార్ చౌదరి,అల్లం హనుమంతరావుదగదర్తి మండల అధ్యక్షులు,పాపన మల్లికార్జునెడ్డి చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు,జలదంకి శ్రీహరి క్లస్టర్ ఇంచార్జ్, అశోక్ మారు బోయిన గోపాలు గోపసాని శ్రీనివాసులు.. సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ కట్టా అనూక్ ను సత్కరించిన జనసైనికులు



**పామూరు, జనవరి 9, క్రైం కౌంటర్** పామూరు సబ్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన కట్టా అనూక్ ని జనసేన పార్టీ ప్రకాశం జిల్లా కార్యదర్శి యలమందల రహీముల్ల , మరియు పామూరు మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, పీసీ పల్లి మండల అధ్యక్షులు బండారు రాజు లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ రామిశెట్టి సునీల్ , సీనియర్ నాయకులు గోస్టు సునీల్ కుమార్ , పగడాల మల్లికార్జున ,నాని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ -కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి




**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**దగదర్తి ,మండలం లోని తురిమెర్ల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం దగదర్తి మండలం తురిమెర్ల గ్రామంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, వినతులను స్వీకరించారు. ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను వెల్లడించాలని ఆయన కోరారు. సమస్యలను స్పష్టంగా తెలియజేస్తేనే పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజాదర్బార్‌లో గ్రామస్తులు వినతులను సమర్పించారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించిన ఆయన సంబంధిత శాఖాధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వేగంగా స్పందించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలే తన ప్రాధాన్యమని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజల ఇంటికే పాలన తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన చెప్పారు. ప్రజాదర్బార్‌లో ఆయన నేరుగా వినతులను స్వీకరించి తక్షణమే అధికారులకు ఆదేశాలు ఇవ్వడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో దగదర్తి ఎమ్మార్వో కృష్ణ,రాష్ట్రా కార్యదర్శి,పమిడి రవికుమార్ చౌదరి,అల్లం హనుమంతరావుదగదర్తి మండల అధ్యక్షులు,పాపన మల్లికార్జునెడ్డి చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు, జలదంకి శ్రీహరి క్లస్టర్ ఇంచార్జ్, అశోక్ మారు బోయిన గోపాలు గోపసాని శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## సీరియల్ నటి సుజిత ఆసక్తికర కామెంట్స్

సినిమాలతో పాటు సీరియల్స్ చాలా మంది గుర్తింపు తెచ్చుకుంటున్నారు. చాలా మంది సినిమాలతో పాటు సీరియల్స్ లోనూ గురింపు తెచ్చుకున్నారు నటి సుజిత. చూడటానికి అచ్చం మీరాజాస్మిన్ లా ఉంటుంది ఈ నటి. చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే, సుజిత చిరంజీవి నటించిన పసివాడి ప్రాణం చిత్రంలో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించారు. ఈ చిత్రం ఐదు భాషల్లో రీమేక్ అయ్యింది. ఈ ఐదు భాషల్లోనూ ఆమె, బాబు ఆంటోనితో కలిసి నటించారని ఆమె తెలిపారు. ఇది తన జీవితంలో అత్యంత ఆనందాన్నిచ్చిన చిత్రమని సుజిత అన్నారు. పసివాడి ప్రాణం విజయం తర్వాత, అనేక మంది దర్శకులు అబ్బాయి పాత్రల కోసం సుజితనే ఎంపిక చేశారని తెలిపారు. హిందీలో హత్యా చిత్రంలో గోవిందాతో కలిసి నటించినప్పటి జ్ఞాపకాలు ఆమెకు ఇంకా గుర్తున్నాయని, ఆ సమయంలో తన వయస్సు దాదాపు నాలుగైదు సంవత్సరాలే అని సుజిత గుర్తుచేసుకున్నారు.సుజిత తన బాల్యం నుండి దాదాపు మూడు దశాబ్దాలుగా సినీ, టీవీ పరిశ్రమలలో కొనసాగుతున్నారు. జై చిరంజీవ చిత్రంలో చిరంజీవికి చెల్లి పాత్రలో నటించే అవకాశం వచ్చినప్పుడు ఆమె ఎంతో సంతోషించారని తెలిపారు. చిత్రీకరణ మొదటి రోజు, చిరంజీవిని చూడగానే ఆమె కళ్లల్లో నీళ్లు వచ్చాయని, చిరంజీవి ఆమెను ఆప్యాయంగా హత్తుకున్నారని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో పసివాడి ప్రాణంలో నటించిన తన చిన్ననాటి ఫోటోలు తన ఇంట్లో ఉన్నాయని చిరంజీవి చెప్పడం తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని సుజిత గుర్తుచేసుకున్నారు.హీరోయిన్‌గా కెరీర్‌ను కొనసాగించాలనే ఆసక్తి తనకు ఎప్పుడూ లేదని సుజిత స్పష్టం చేశారు. హీరోయిన్ స్థానం చాలా పెద్దదని, దానికి కావాల్సిన అంకితభావంవంటివి తాను తీసుకోలేదని చెప్పారు. సినీ పరిశ్రమ అంటే తనకు ఎంతో ఇష్టమని, దర్శకురాలిగా పని చేయాలనే కోరిక ఉందని ఆమె వెల్లడించారు. చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసిన తర్వాత దూరదర్శన్‌లో సీరియల్ అవకాశాలు రావడం, వాటితో బిజీ అవ్వడం జరిగిందని తెలిపారు. చివరిగా, సినిమా పరిశ్రమ అంటే తనకు ఎంతో ఇష్టమని, షూటింగ్‌లు చూడటాన్ని ఆనందిస్తానని అని చెప్పుకొచ్చారు.





## మటన్ బోటీ తింటే ఏమవుతుంది..

పండగా లేదా ఆదివారం వచ్చిందంటే చాలు.. మాంసాహార ప్రియుల ఇళ్లలో మటన్ ఘుమఘుమలాడాల్సిందే. మటన్ ముక్కలతో పాటు మేక తలకాయ మాంసం, కాళ్లు, రక్తం, బోటీని చాలామంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే వీటిలో బోటీ రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మేక కేవలం పచ్చని ఆకులను మాత్రమే ఆహారంగా తీసుకుంటుంది కాబట్టి దాని పేగులలో మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.

బోటీ వల్ల కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు


రక్తహీనతకు చెక్: మేక పేగుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలోని హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్తహీనతతో బాధపడేవారికి ఇది మంచి ఆహారం.చర్మం -జుట్టు ఆరోగ్యం: బోటీలో జింక్ అధికంగా ఉంటుంది. ఇది చర్మం కాంతివంతంగా ఉండటానికి, జుట్టు దృఢంగా పెరగడానికి సహాయపడుతుంది.రోగ నిరోధక శక్తి: దీనిని తీసుకోవడం వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాల నుండి శరీరాన్ని రక్షంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.

ప్రొటీన్లు -విటమిన్లు: శారీరక బలానికి కావాల్సిన ప్రొటీన్లు, బి-విటమిన్లు, ఖనిజాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి.

శుభ్రత విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి

బోటీ తినడం వల్ల లాభాలు ఉన్నప్పటికీ, దానిని శుభ్రం చేసే పద్ధతి చాలా ముఖ్యం. పేగులలో మలినాలు ఉండే అవకాశం ఉన్నందున వేడి నీటితో కనీసం నాలుగైదు సార్లు క్షణ్ణంగా కడిగి బాగా ఉడికించిన తర్వాతే తీసుకోవాలి. సరిగ్గా ఉడకని బోటీ వల్ల జీర్ణక్రియ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

మార్కెట్‌లో తక్కువ ధరకే దొరుకుతుందని లేదా రుచిగా ఉందని అతిగా తినడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మటన్ లేదా బోటీ ఏదైనా సరే.. పరిమితంగా, సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకున్నప్పుడే పూర్తి ఆరోగ్యం చేకూరుతుంది.



## ఈ పప్పుల ముందు చికెన్, మటన్ కూడా జూజూబీ!

మనం తీసుకునే ఆహారంలో పప్పు ధాన్యాలకు ప్రాధాన్యత ఎక్కువే ఉంది. ఎన్నో పోషకాలు కలిగిన పప్పు ధాన్యాలను ఆహారం తీసుకోవాలని వైద్యులు, పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే, కొన్ని పప్పుధాన్యాలు మాంసం కంటే కూడా ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ పప్పుధాన్యాలు శరీరానికి ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలను అందిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు శక్తినిస్తాయి.

అయితే, అన్ని పప్పుధాన్యాలు శరీరంపై ఒకే ప్రభావాన్ని చూపవు. ప్రతి పప్పుధాన్యం వేరే స్వభావం, ప్రభావాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల, మీ శరీర రకం, జీర్ణ శక్తిని దృష్టిలో ఉంచుకుని పప్పుధాన్యాలను ఎల్లప్పుడూ ఎంచుకోవాలి. ఏ పప్పుధాన్యాలు ఏ ప్రయోజనాలను అందిస్తాయి, వాటిని ఎలా తినాలో తెలుసుకుందాం?

పెసర పప్పు వైద్యుల అభిప్రాయం ప్రకారం.. పెసర పప్పును తేలికైనది, జీర్ణం కావడానికి సులభమైనదిగా భావిస్తారు. ఇది కడుపుపై ??ఒత్తిడిని కలిగించదు, గ్యాస్, ఆమ్లతను తగ్గించడంలో సహాయపడుతుంది. బరువును నియంత్రించాలనుకునే వారికి కూడా ఉపయోగపడుతుంది. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవారు, చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యం నుంచి కోలుకుంటున్న వ్యక్తులు ఈ పప్పును సులభంగా తినవచ్చు. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

కాయధాన్యాలు కాయధాన్యాలు ఐరన్‌తో సమృద్ధిగా ఉంటాయి, ఇవి రక్తహీనత ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటాయి. అవి శక్తిని పెంచుతాయి. అలసటను తగ్గిస్తాయి. అయితే, అవి కొంతమందిలో కొంత గ్యాస్‌ను కలిగిస్తాయి, కాబట్టి బలహీనమైన జీర్ణక్రియ ఉన్నవారు వాటిని మితంగా తీసుకోవాలి.

శనగపప్పు శనగపప్పు ప్రోటీన్, ఫైబర్ యొక్క అద్భుతమైన మూలం. అవి నెమ్మదిగా జీర్ణమవుతాయి, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, ఆకస్మిక పెరుగుదలను నివారిస్తుంది. అయితే, అవి కొంచెం బరువుగా ఉంటాయి కాబట్టి, జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారు వాటిని తక్కువ పరిమాణంలో తినాలి. వీటిని బాగా ఉడికించాలి.

కంది పప్పు కంది పప్పు అనేక పోషకాలు కలిగి ఉండటంతోపాటు సమతుల్యమైనదిగా పరిగణించబడుతుంది. ఇది చాలా బరువుగా లేదా చాలా తేలికగా ఉండదు, కాబట్టి ఇది రోజువారీ వినియోగానికి చాలా మంచిది.

## చావు అంచు దాకా వెళ్లొచ్చిన జెమిమా

భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్, ఎప్పుడూ నవ్వుతూ తుళ్లుతూ ఉండే జెమిమా రోడ్రిగ్స్ చిన్నప్పుడు ఒక పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుంది. ఎనిమిదేళ్ల వయసులో జరిగిన ఒక సంఘటన తన ప్రాణాల మీదకు తెచ్చిందని ఆమె తాజాగా వెల్లడించింది. ప్రముఖ షో బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్?లో పాల్గొన్న జెమిమా.. తన బాల్యంలోని ఆ భయంకరమైన, అదే సమయంలో నవ్వు తెప్పించే జ్ఞాపకాన్ని అభిమానులతో పంచుకుంది.

జెమిమాకు 8 ఏళ్లు ఉన్నప్పుడు తన బంధువులతో కలిసి ఒక చర్చి కార్యక్రమానికి వెళ్లిందట. పెద్దలంతా లోపల ప్రార్థనల్లో ఉండగా, పిల్లలంతా బయట చప్పల్ ఫైట్ అనే ఆట ఆడుకుంటున్నారు. ఒకరిపై ఒకరు చెప్పులు విసురుకోవడం, వాటిని వెళ్లి తీసుకురావడం ఆ ఆట నియమం. ఆ క్రమంలో జెమిమా కజిన్ ఒకరు తన చెప్పును మొదటి అంతస్తు నుండి అవతలికి విసిరారు. దాంతో జెమిమా ఒక నిజమైన హీరోలా ఫీలవుతూ, ఆ చెప్పును తీసుకువస్తానంటూ అమాంతం మొదటి అంతస్తు నుంచి కిందకు దూకేసింది.

మొదటి అంతస్తు నుంచి కిందపడటమంటే అది ప్రాణాంతకమైన విషయమే. కానీ జెమిమాకు ఒక వింతైన రీతిలో ప్రాణాపాయం తప్పింది. జెమిమా బిల్డింగ్ నుంచి పడినప్పుడు, సరిగ్గా కింద ఒక వ్యక్తి కూర్చుని ఉన్నారట. ఆమె నేరుగా వెళ్లి ఆ వ్యక్తి తల మీద పడింది. దీనివల్ల ఆమెకు ఎముకలు విరగడం వంటి పెద్ద గాయాలేమీ కాలేదు. కానీ ఆమె పడిపోయిన తీరు చూసి తన కజిన్స్ అంతా ఆమె చనిపోయిందేమో అని భయపడిపోయారట. ఈ విషయాన్ని జెమిమా నవ్వుతూ చెబుతుంటే షోలో అందరూ ఆశ్చర్యపోయారు.


చిన్నప్పుడు అంత ప్రమాదం నుంచి తప్పించుకున్న ఈ స్టార్ క్రికెటర్, ఇప్పుడు మహిళా ప్రీమియర్ లీగ్?లో ఒక పెద్ద బాధ్యతను చేపట్టబోతోంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ ఈసారి జట్టు కెప్టెన్సీ పగ్గాలను జెమిమాకు అప్పగించింది. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళా ప్రపంచ కప్‌లో భారత్ చారిత్రాత్మక విజయం సాధించడంలో జెమిమా కీలక పాత్ర పోషించింది. ఆ నమ్మకంతోనే ఢిల్లీ టీమ్ ఆమెను కెప్టెన్‌గా ఎంచుకుంది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో జెమిమాకు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఇప్పటివరకు ఆమె 27 మ్యాచ్‌లు ఆడి 507 పరుగులు చేసింది. ఇందులో ఆమె స్ట్రైక్ రేట్ 139.67గా ఉండటం విశేషం. మిడిల్ ఆర్డర్‌లో వేగంగా పరుగులు రాబట్టడమే కాకుండా, జట్టులో ఎప్పుడూ పాజిటివ్ ఎనర్జీ నింపే జెమిమా.. ఈసారి కెప్టెన్‌గా ఢిల్లీకి కప్పు అందిస్తుందో లేదో చూడాలి.




## తిలక్ వర్మ ప్లేస్ లో ఎవరు ?

టీమిండియా యువ సంచలనం తిలక్ వర్మ గాయం కారణంగా న్యూజిలాండ్‌తో జరగబోయే మొదటి మూడు టీ20లకు దూరమయ్యాడు. విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్న సమయంలో అతనికి తీవ్రమైన కడుపునొప్పి రావడంతో రాజ్‌కోట్‌లో అత్యవసరంగా సర్జరీ చేశారు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నప్పటికీ, మైదానంలోకి రావడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో తిలక్ వర్మ స్థానంలో ఎవరిని తీసుకోవాలనే చర్చ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటర్ ఆకాష్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

బీసీసీఐ అధికారిక సమాచారం ప్రకారం.. బుధవారం జనవరి 7న తిలక్ వర్మకు పొత్తికడుపులో వచ్చిన సమస్య కారణంగా సర్జరీ జరిగింది. గురువారం ఉదయం అతను హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ప్రస్తుతం విశ్రాంతి కోసం హైదరాబాద్ వస్తున్న తిలక్, గాయం పూర్తిగా మానిన తర్వాతే మళ్ళీ ట్రైనింగ్ మొదలుపెడతాడు. దీనివల్ల న్యూజిలాండ్‌తో జరిగే మొదటి మూడు టీ20లకు అతను అందుబాటులో ఉండడు. మిగిలిన రెండు మ్యాచ్‌లలో ఆడతాడా లేదా అనేది అతని రికవరీని బట్టి బోర్డు నిర్ణయిస్తుంది. తిలక్ వర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ లేదా యశస్వి జైస్వాల్‌ను తీసుకోవాలని చాలా మంది అంటున్నప్పటికీ, ఆకాష్ చోప్రా మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారు. దానికి ఆయన ఒక లాజిక్ చెప్పారు. “మీకు కావాల్సింది ఓపెనర్ కాదు, ఎందుకంటే తిలక్ వర్మ 3 లేదా 4వ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు. కాబట్టి మిడిల్ ఆర్డర్‌లో ఆడే ప్లేయర్ కావాలి. గిల్, జైస్వాల్ ఇద్దరూ ఓపెనర్లు, కాబట్టి వారిని రిప్లేస్‌మెంట్ గా చూడలేం” అని ఆకాష్ వివరించారు. తిలక్ వర్మ స్థానంలో ఆకాష్ చోప్రా ముగ్గురి పేర్లను సూచించారు. అందులో మొదటిది శ్రేయస్ అయ్యర్ (సర్పంచ్ సాబ్). ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో అయ్యర్ మంచి ఫామ్‌లో ఉన్నాడని, అతనికి అంతర్జాతీయ అనుభవం కూడా తోడవుతుందని ఆకాష్ అభిప్రాయపడ్డారు. ఒకవేళ అయ్యర్ కాకపోతే రెండో ఆప్షన్ గా రియాన్ పరాగ్ పేరు చెప్పారు. పరాగ్ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో కూడా ఉపయోగపడతాడు. ఇక మూడో ఆప్షన్ గా ఫినిషర్ రోల్ కోసం జితేష్ శర్మ పేరును ఆయన ప్రస్తావించారు. న్యూజిలాండ్ లాంటి బలమైన జట్టుపై పోరాడాలంటే మిడిల్ ఆర్డర్ బలంగా ఉండాలి. తిలక్ వర్మ దూరం అవ్వడం టీమ్ ఇండియాకు లోటే అయినప్పటికీ, శ్రేయస్ అయ్యర్ లాంటి సీనియర్ ప్లేయర్ జట్టులోకి వస్తే అది అదనపు బలం అవుతుంది. సెలెక్టర్లు ఆకాష్ చోప్రా సూచనలను పాటిస్తారా లేదా అనేది చూడాలి. తిలక్ వర్మ త్వరగా కోలుకోవాలని కోరుకుందాం.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com